
# సాక్షి నంద్యాల

మంగళవారం : 14 : మే : 2024



## అర్ధరాత్రి వరకు పోలింగ్

ఇది గూడూరు మండలం మునగాలలోని 134వ పోలింగ్ కేంద్రం. ఇక్కడ ఈవీఎం మొరాయించడంతో అర్ధరాత్రి వరకు పోలింగ్ కొనసాగింది. 11.20 గంటల సమయంలోనూ 34 మంది ఓటర్లు క్యూలో ఉండటం గమనార్హం.



## ఓటు నిక్షిప్తం..

కర్నూలు(సెంట్రల్): పోలింగ్ కేంద్రాల నుంచి ఈవీఎంలను సోమవారం రాత్రి రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లకు చేర్చారు. వీటిని స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచారు.



## పోలింగ్ రోజూ టీడీపీ ప్రలోభాలు

కర్నూలు నగరంలో టీడీపీ నేతలు పోలింగ్ రోజు కూడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారు. పోలింగ్ కేంద్రాల సమీపంలో డబ్బులు పంచుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. 8లో▸

## న్యూస్‌రీల్

### బందోబస్తు మధ్య ఈవీఎంలను తరలించండి



పోలింగ్ అధికారులకు సూచనలు ఇస్తున్న కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు

బొమ్మలసత్రం: పోలింగ్ అనంతరం ఈవీఎంలను పకడ్బందీ బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలని కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు ఎన్నికల అధికారులను ఆదేశించారు. జిల్లా పరిధిలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయరావు, ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారి హిమాన్షు శంకర్ త్రివేది, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిలు సోమవారం పరిశీలించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం ఆళ్లగడ్డ టౌన్‌లో ఉన్న బాలికల ఉన్నత పాఠశాల, వైపీపీఎం ఉన్నత పాఠశాల మొదలగు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను, క్యూలైన్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఓటర్లను క్యూ లైన్‌లలో పంపించాలని, 100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలన్నారు. సెల్ ఫోన్లతో ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎన్నికల అనంతరం ఈవీఎం బాక్స్‌లను స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చు వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

బనగానపల్లె రూరల్: బనగానపల్లె మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించి అక్కడి పోలీసు అధికారులకు శాంతిభద్రతలపై పలు సూచనలు ఇచ్చారు. ఎస్పీతో పాటు స్పెషియల్‌బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్లు రవీంద్ర, వెంకటేశ్వరరావు, ఎస్‌ఐ హరినాథ్‌రెడ్డి, ఆర్మడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### అధికారి అత్యుత్సాహం

- వృద్ధుల ఓట్లు టీడీపీకి వేయించిన వైనం



ఓటర్లకు క్షమాపణలు చెబుతున్న పీఓ అనంత్

పాణ్యం: మండలంలోని కౌలూరు గ్రామంలోని 294 పోలింగ్ కేంద్రంలో ఓ అధికారి అత్యుత్సాహం చూపారు. ఏకంగా ఓటర్లను పక్కదారి పట్టించి టీడీపీ ఓట్లు వేయించే ప్రయత్నం చేశాడు. వృద్ధుల వెంట వచ్చిన కుటుంబ సభ్యులను కాదని ఆ అధికారి స్వయంగా ఈవీఎం వద్దకు వెళ్లి బటన్ నొక్కుతూ కనిపించాడు. అనుమానం వచ్చి వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు నిలదీయడంతో అక్కడి టీడీపీ ఏజెంట్లు వారిని బెదిరించారు. దీంతో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు వెంటనే తమ నాయకులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న నాయకులు పోలీసుల సమక్షంలో పోలింగ్ కేంద్రం అధికారి అనంత్‌ను నిలదీశారు. తాను తప్పు చేశానని, క్షమించమని కోరారు. దీంతో అక్కడున్న ఓటర్లు ఆయనపై తీవ్రంగా మండిపడ్డారు. అధికారి వల్ల తమ ఓటుకు స్వేచ్ఛకు భంగం కలిగిందంటూ ఆవేదన వ్యక్తం చేవారు. ఈ విషయంపై తహసీల్దార్ ఫణికుమార్ వివరణ కోరగా ప్రాథమిక సమాచారం మేరకు ఈఆర్‌ఓ నారపురెడ్డి మౌర్య దృష్టికి తీసుకెళ్లామన్నారు. వారి సూచనల మేరకు చర్యలుంటాయన్నారు.



నంద్యాల ఎస్పీజీ స్కూల్‌లో బారులుదీరిన ఓటర్లు

ఓటుసు వేలిపై ఇంకు గుర్తు చూపిస్తున్న అవ్వ



నంద్యాల చిన్మయ మిషన్ స్కూల్‌లో ఓటేసిన యువతి



ఓటేసిన దివ్యాంగుడు

- జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసిన ఓటింగ్
- రాత్రి 10 గంటల సమయానికి 79 శాతం పోలింగ్
- ఉత్సాహం చూపిన వృద్ధులు, మహిళలు
- వర్షంలోనూ ఓటు హక్కు వినియోగించుకున్న ప్రజలు
- కవ్వింపు చర్యలకు పాల్పడిన పచ్చమూకలు
- మళ్లీ ప్రభంజనమే అంటున్న వైఎస్సార్‌సీపీ

# సార్వత్రిక సమరం ప్రశాంతం

**జిల్లాలో సార్వత్రిక సమరం** ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండువేసవిలో వరుణుడు జల్లులు కురిపించగా ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆహ్లాదకర వాతావరణంలో ఓటర్లు ప్రశాంతంగా పోలింగ్ కేంద్రాలకు బయలుదేరి ఓటేశారు. జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా పోలింగ్ ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఎన్నికల సరళిని పర్యవేక్షించారు. పోలింగ్ శాతం, సరళి తదితర అంశాలను రాజకీయ పార్టీలు ఎవరికి వారు అనుకూలంగా విశ్లేషిస్తున్నారు. అయితే రాజకీయ విశ్లేషకులు మాత్రం నంద్యాల జిల్లాలో ఎన్నికలు ఏకపక్షంగా జరిగాయని, 2019 ఫలితాలు పునరావృతమయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

– నంద్యాల

జిల్లాలో ఒక ఎంపీ, ఆరు అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికలకు ఓటర్లు క్యూకట్టారు. పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ఉదయం 6 నుంచి 7 గంటల వరకు మాక్ పోలింగ్ ఎన్నికల అధికారులు నిర్వహించారు. అనంతరం ఉదయం 7 నుంచి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ జరగాల్సి ఉండగా ఓటర్లు అప్పటికే పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరి ఉండటంతో రాత్రి 7గంటల వరకు పోలింగ్ కొనసాగింది. జిల్లాలో 13,89,307 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 6,80,402 మంది పురుషులు, 7,08,647 మంది మహిళలు, ఇతరులు 258 మంది ఓటర్లు ఉన్నారు. వీరు ఓటు హక్కును వినియోగించుకోవడానికి 1,711 పోలింగ్ కేంద్రాలు ఎన్నికల అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 29 మండలాల్లో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి అందంగా అలంకరించారు. దివ్యాంగుల కోసం వీల్‌చైర్లు, పోలింగ్ కేంద్రాల వద్ద వేసవిని దృష్టిలో పెట్టుకొని షామియానాలు, మంచినీటి వసతి, ప్రథమ చికిత్స కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించారు. రాత్రి 9 గంటల సమయానికి జిల్లాలో 77 శాతం శాతానికి పైగా పోలింగ్ నమోదయింది. ఆ సమయంలో కూడా కొన్ని నియోజకవర్గాల్లో ఐదారు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరి ఉన్నారు. సాయంత్రం 6 గంటలకు సమయంలో క్యూలైన్లో నిలిచి ఉన్న ఓటర్లందరికీ స్లిప్పులు పంపిణీ చేసి ఓటింగ్‌లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. రాత్రి 9 గంటల సమయానికి 10,80,277 మంది ఓట్లు పోలయ్యాయి. ఇందులో పురుష ఓటర్లు 5,26,396, మహిళా ఓటర్లు 5,53,746, ఇతరులు 135 ఉన్నన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత నియోజకవర్గాల వారీగా ఓటర్ల నమోదైన వివరాలు వెల్లడిస్తామని కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కాగా జిల్లా వ్యాప్తంగా మహిళలు, వృద్ధులు, రైతులు భారీగా తరలి వచ్చారని, వీరంతా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు పల్లెల్లో అభివృద్ధిని చూసి మరోసారి వైఎస్సార్‌సీపీకే ఓటు వేశారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఓటేశారు..

జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు, నంద్యాల పట్టణంలోని క్రాంతినగర్ మోడల్ స్కూల్‌లో, ఎస్పీ రఘువీర్‌రెడ్డి పట్టణంలోని గాంధీనగర్ హిందూ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని తన స్వగ్రామమైన ఉయ్యాలవాడలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, తన తండ్రి మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి, భార్య శిల్పా నాగినిరెడ్డి, సోదరి శిల్పారెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని 97వ పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే బనగానపల్లె వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి బనగానపల్లెలోని 79వ పోలింగ్ కేంద్రంలో, శ్రీశైలం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి ఆత్మకూరు మార్కెట్‌యార్డులోని 62వ పోలింగ్ కేంద్రం, నందికొట్కూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధారా సుధీర్ నందికొట్కూరులోని సాయిబాబాపేటలో ఉన్న పోలింగ్ కేంద్రంలో, డోన్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి బేతంచెర్లలోని ఎంపీపీ పాఠశాలలో, ఆళ్లగడ్డ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి ఆళ్లగడ్డ పట్టణంలోని ఎద్దుల పాపమ్మ జూనియర్ కళాశాలలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.





ఓటు హక్కు వినియోగించుకున్న కలెక్టర్ శ్రీనివాసులు, ఎస్పీ రఘువీర్‌రెడ్డి



అవుకు మండలం రామాపురంలో వర్షంలోనూ ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు

**నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఎన్నికల పోలింగ్ శాతం**

| నియోజకవర్గం | 2019 పోలింగ్‌శాతం | 2024 (సాయంత్రం 5గంటల వరకు) |
|---|---|---|
| ఆళ్లగడ్డ | 83.96 | 71.13 |
| శ్రీశైలం | 82.43 | 72.8 |
| నంద్యాల | 76.83 | 68.41 |
| నందికొట్కూరు | 87.25 | 67.24 |
| బనగానపల్లె | 83.42 | 70.83 |
| డోన్ | 79.30 | 78.84 |

### చల్లని వాతావరణంలో..

మండు వేసవిలో ఓట్ల పండగ ఎలా అనుకున్న వారంతా సోమవారం తెల్లారేసరిగా జిల్లాలో చల్లని వాతావరణం ఓటర్లను మరింత ఉత్సాహాన్ని నింపింది. సోమవారం తెల్లవారుజామున జిల్లాలో కొలిమిగుండ్ల, అవుకు, సంజామల, గడివేముల తదితర మండలాల్లో ఓ మోస్తరు కురిసింది. దీంతో ఎండ వేడిమి తగ్గడంతో ఓటర్లు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరారు. సాయంత్రం వేళ కూడా పలు చోట్ల జల్లులు కురిశాయి. వానలోనూ ఓటర్లను ఓటు హక్కును వినియోగించుకున్నారు.



మహిళా ఓటరు వేలిపై సిరా చుక్క వేస్తూ..

### స్వల్పంగా మొరాయించిన ఈవీఎంలు..

జిల్లాలోని కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించాయి. అధికారులు వెంటనే రంగంలోకి దిగి వాటిని సరి చేశారు. నంద్యాల పట్టణంలోని ఉర్దూ స్కూల్‌లో గంటల సేపు ఈవీఎం మొరాయించడంతో 8 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. అలాగే డోన్ పట్టణంలో ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రంలో సాంకేతిక సమస్యలతో ఈవీఎంలు మొరాయించడంతో గంట సేపు పోలింగ్ ఆలస్యమైంది. బనగానపల్లె నియోజకవర్గం నొస్సం గ్రామంలో మధ్యాహ్నం 1.20 నుంచి 2.20 వరకు గంటపాటు ఈవీఎం మొరాయించి పోలింగ్ నిలిచిపోయింది. ఈవీఎం బ్యాటరీ మార్పు చేయడంతో ప్రస్తుతం పోలింగ్ పునఃప్రారంభమైంది. అక్కడక్కడా సాంకేతిక సమస్యలతో ఈవీఎంలు మొరాయించినా అధికారులు వెంటనే రంగంలోకి దిగి వాటిని సరిచేసి పోలింగ్ సజావుగా కొనసాగేలా చేశారు.

### వచ్చే నెల 4న కౌంటింగ్..

మార్చి 16న షెడ్యూలు వెలువడింది. సుదీర్ఘ గడువు తర్వాత నాలుగో విడతలో భాగంగా సోమవారం పోలింగ్ జరిగింది. గత ఎన్నికల్లో ఫేజ్–1లో జరగడంతో పోలింగ్ తర్వాత 43 రోజులకు కౌంటింగ్ జరిగింది. అయితే ఇప్పుడు 21 రోజుల తర్వాత కౌంటింగ్ జరగనుంది. అప్పటి వరకూ ఎన్నికల కోడ్ అమలులోనే ఉంటుంది. కౌంటింగ్ వరకూ స్ట్రాంగ్‌రూంలు గట్టి బందోబస్తు పర్యవేక్షణలో ఉంటాయి.

### స్ట్రాంగ్‌రూములకు ఈవీఎంల తరలింపు.

పోలింగ్ అనంతరం శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలకు చెందిన ఈవీఎంలను ఆర్‌జీఎం ఇంజనీరింగ్ కళాశాలకు, ఆళ్లగడ్డ, బనగానపల్లె నియోజకవర్గాల ఈవీఎంలు శాంతిరాం ఇంజినీరింగ్ కాలేజీకి, డోన్ నియోజకవర్గం ఈవీఎంలు శాంతిరాం ఫార్మసీ కాలేజీల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు జీపీఎస్ అమర్చిన బస్సుల్లో సోమవారం రాత్రి తరలించారు. ఈ కాలేజీల్లోని స్ట్రాంగ్‌రూములో ఈవీఎంలను భద్రపరచనున్నారు. కౌంటింగ్ రోజు వీటిని బందోబస్తు మధ్య బయటకు తీయనున్నారు.

### ప్రశాంత వాతావరణంలో పోలింగ్

జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందన్నారు. చిన్నచిన్న సంఘటనలు మినహా పోలింగ్ ప్రక్రియంతా సజావుగా సాగిందన్నారు. పోలింగ్ కేంద్రాలలో ఉదయం నుంచే ఓటర్లు బార్లు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపారన్నారు.

– కలెక్టర్ శ్రీనివాసులు



నంద్యాల టెక్కె మున్సిపల్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరన ఓటర్లు



వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకెళ్తూ..



ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహిస్తున్న ఎన్నికల అధికారులు

**పచ్చమూకల దౌర్జన్యకాండ**

## వైఎస్సార్‌సీపీ వర్గీయులపై రాళ్ల దాడి

కొలిమిగుండ్ల: ప్రశాంతంగా జరుగుతున్న ఎన్నికల్లో పచ్చమూకలు దౌర్జన్యకాండకు తెగబడ్డారు. పథకం ప్రకారం పోలింగ్ బూత్‌ల వద్ద ఏదో ఒక నెపంతో గొడవలు సృష్టించారు. సోమవారం పెట్నికోటలో ఉదయం నుంచి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు.

ఎలాగైనా గొడవ చేయాలని ప్లాన్‌తో సాయంత్రం పోలింగ్ బూత్‌ల వద్ద కలియ తిరుగుతూ ఓటర్లను భయపెట్టే ప్రయత్నం చేశారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు సంయమనం పాటిస్తూ వచ్చారు. గొడవ చేయాలనే దురుద్దేశంతోనే టీడీపీ నాయకులు వంద మందికి పైగానే పోగయ్యారు. రాళ్లతో దాడికి పాల్పడటంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు మద్దిలేటి, వెంకట్రాముడు గాయపడ్డారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో పాటు క్యూలైన్‌లో నిల్చున్న ఓటర్లు భయభ్రాంతులతో పరుగులు పెట్టారు. గాయపడిన ఇద్దరిని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్యకర్తలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. తిమ్మనాయినిపేటలో టీడీపీ సానుభూతి పరురాలు సాయంత్రం ఆరు గంటల దాటిన తర్వాత ఓటు వేసేందుకు రావడంతో వైఎస్సార్‌సీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. టీడీపీ అల్లరి మూకలు పోలింగ్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. అంతటితో ఆగకుండా పోలింగ్ కేంద్రం వెలుపల పదేపదే ఈలలు, కేకలు వేసి హంగామా చేశారు. దీంతో పోలీసులు లాఠీకి పని చెప్పడంతో తెలుగు తమ్ముళ్లు గొడవకు దిగి అసభ్యపదజాలంతో దూషించారు. అంకిరెడ్డిపల్లెలో టీడీపీ శ్రేణులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు.



గాయపడిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త మద్దిలేటి

➤ నంద్యాల పట్టణంలోని ఫరూక్‌నగర్‌లోని పోలింగ్ కేంద్రం వద్దకు టీడీపీ నాయకులు వెళ్లి బయటకు రాకపోవడంతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఇది తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి ఎన్ఎండీ ఫరూక్ తన అనుచరులతో పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకోవడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈ సమయంలో పోలీసులు జోక్యం చేసుకుని ఇరువర్గాలను అక్కడి నుంచి బయటకు పంపించేశారు. ఇరుపార్టీల నాయకులు ఎదురుఎదురు పడటంతో వీరి మధ్య స్వల్ప వాగ్వావాదం చోటు చేసుకుంది.

## రుద్రవరంలో ఉద్రిక్తత

రుద్రవరం: సార్వత్రిక ఎన్నికల సందర్భంగా సోమవారం రుద్రవరంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. టీడీపీ వర్గీయుల్లో ఓ సామాజిక వర్గానికి చెందిన వారు దౌర్జన్యానికి దిగి ఇద్దరు వైఎస్సార్‌సీపీ ఏజెంట్లపై దాడి చేశారు. రుద్రవరంలోని 263, 265 పోలింగ్ బూత్‌ల వద్ద నిబంధనలకు విరుద్ధంగా ఓ సామాజిక వర్గానికి చెందిన టీడీపీ నాయకుడు గురుమూర్తి ఓటర్లందరినీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేపట్టాడు. అది గమనించిన వైఎస్సార్‌సీపీ ఏజెంట్ నంబర్‌వన్ వృశేని ఇక్కడ ప్రచారం చేయకూడదని గురుమూర్తిగా చెప్పగా.. నువ్వెవరూ అంటు పక్కకు తోశాడు. అంతేకాకుండా ఆయన వర్గీయులు ఆ ఏజెంట్‌పై దాడికి పాల్పడ్డారు. పోలీసులు ఇరు వర్గాలను అక్కడి నుంచి పంపించివేశారు. కాగా సాయంత్రం 5 గంటల సమయంలో మళ్లీ అదే సామాజిక వర్గీయులు గుంపులుగా పోలింగ్ కేంద్రం వద్దకు చేరుకుని ఏజెంట్‌ను బయటకు రమ్మని కేకలు వేశారు. అయితే అతను లేడని మరో వైఎస్సార్‌సీపీ ఏజెంట్ లాలయ్యపై దాడి చేసి దుస్తులు చింపేసి గాయపరిచారు. ఈ విషయం బయటకు పొక్కడంతో ఇరు వర్గాల వారు భారీగా అక్కడ మోహరించారు. పోలీసులు అక్కడికి చేరుకొని గుంపులను పంపించేశారు. ఏజెంట్లపై దాడి విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అక్కడికి చేరుకుని ఇద్దరు ఏజెంట్లను పరామర్శించారు. అనంతరం తిరిగి వెళ్తూ ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మెన్ గంధం రాఘవరెడ్డి ఇంటికి చేరుకున్నారు. అదే సమయంలో ఆళ్లగడ్డ నుంచి భూమా విఖ్యాత్‌రెడ్డి, ఇరిగెల బ్రదర్స్‌తో రుద్రవరానికి చేరకొని ఎమ్మెల్యే వాహనాలకు ఎదురుగా వారి వాహనాలను నిలిపి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఇరువర్గాల నాయకులు ఎదురెదురు పడటంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఇరువర్గాలు ఈలలు, కేకలు వేయడంతో ఏమి జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందారు. పోలీసులు అక్కడి నుంచి ఇరువర్గాలను పంపించి వేయడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.



పోలింగ్ ఏజెంట్లను పరామర్శించేందుకు వచ్చిన ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

➤ ఆళ్లగడ్డ నియోజకవర్గం శిరివెళ్ల మండల కేంద్రంలోని హైస్కూల్‌లో వైఎస్సార్‌సీపీ, టీడీపీ ఏజెంట్ల మధ్య వాగ్వివాదం చోటు చేసుకోవడంతో ఇరు వర్గీయుల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో పోలీసులు సద్దుమణిగించారు.

# పోలింగ్ బూత్‌లోనూ టీడీపీ ప్రచారం

- ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తాం
- వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి


మాట్లాడుతున్న విరూపాక్షి

దేవనకొండ: టీడీపీ నేతలు బరితెగించారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ పోలింగ్ రోజు కూడా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రమైన దేవనకొండలోని 259 పోలింగ్ బూత్‌లో టీడీపీ వారు సూపర్ సిక్స్ పథకాల పేపర్లను చూపుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను ప్రభావితం చేశారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి దేవనకొండకు చేరుకుని పరిశీలించారు. టీడీపీ నాయకులు ఇలా చేయడం తప్పు అని, పోలింగ్ బూత్‌లో ప్రచారం చేయకూడదన్నారు. టీడీపీ వాళ్లు ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, టీడీపీ వారిని నమ్మే స్థితిలో ప్రజలు లేరని చెప్పారు. ఈ విషయంపై ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.


సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED FACULTY
WISDOM MEDICAL ACADEMY
Requried Faculty for IIT-JEE/NEET LONG TERM
Subjects: Physics, Chemistry, Botany, Zoology.
Address: Opp: Kurnool Medical College, Budhawarpet, Kurnool.
Cell: 91771 77289

సేల్స్ మెన్స్ & ఉమెన్స్ కావలెను
ఆదోని, పత్తికొండ, ఆత్మకూరు, నందికొట్కూరు లోని ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్ రిటైల్ షాప్ నందు పనిచేయుటకు బట్టలు మరియు ఇన్నర్ గార్మెంట్‌లో పనిచేసిన అనుభవము కలిగిన యువతీ, యువకులు (Experienced Sales Mens & Womens) కావలెను.
ఎద్దుల కాటన్ ప్రైవేట్ లిమిటెడ్
ఆదోని, పత్తికొండ, ఆత్మకూరు, నందికొట్కూరు
సెల్: 77999 77904, 77999 77902

Walk in Interview
WANTED TEACHERS
Mathematics-2, English-1, Physics-1, Spoken English-1, Biology-1, Social-1, Telugu-2, Care takers-2, Wardens-2, PET-1.
Administative officer-1
Qualification : Graduation/PG with TTC/BED
Date of Interview : 15/05/2024 & 17/05/2024.
Time : 10AM to 5PM.
Note : Residential facilities for Teachers.
Salary Negotiable
NALLAMALAI ENGLISH MEDIUM SCHOOL, NANDYAL.
Near: S.P.Y. Reddy House, Bommala Satram.
Contact: 6303305083.

Walk in Interview
BALA ACADEMY RAVINDRA HIGH SCHOOL
Near Atmakur Bus Stand, PARK ROAD, NANDYAL - 518501
High School Teachers:
Classes VI-IX (IIT & Non-IIT), English, Maths, Physical Science, Social. Incharge with Science/Maths Background. Salary: upto 30K based on experience
Qualification: B.A/B.Se/M.Sc/M.A/M.Ed with B.Ed
Primary Teachers:-
(Classes: I-V) English, Telugu, Hindi, Maths, General Science, Social Studies. Calligraphy Trainer & Art and Craft, Soft Skills Trainer with Good English. Computers and Abacus.
Salary: upto 20K
Qualification: Any Degree with B.Ed (5 Years Experience)
Pre Primary Teachers:
Classes: Nursery, L.K.G, U.K.G., Mother Teacher. Qual: Any Degree (English Medium).
Salary: upto 15K
Admin Supervisors:
Qulification: Any Degree with experience, Salary: up to 20K
Accountant with 5 years experience in reputed Educational Institutions, PET'S with B.P.Ed/D.P.Ed/M.P.Ed.
Salary: up to 18K
Computer Operator:
Qualification: Any Degree with 5 years experience. Salary: upto 18K
Good knowledge in computer skills and photo shop.
Visit School
From: 10:00 AM to 5:00 P.M, On Sunday & Holidays 9:00 A.M to 1:00 P.M
Contact: Pre Primary:-7799210492, Primary: 9030306230, High School: 7780655480 Non-Teaching: 9603458963.
Send your resumes to: ravindrahighschoolndl@gmail.com



ఆదోని మండలం నారాయణపురంలో రాత్రి 8 గంటలైనా ఓటువేసేందుకు సిద్ధంగా ఉన్న ప్రజలు


ఆదోని పట్టణంలో బారులు తీరిన ఓటర్లు


నంద్యాల సంతగేటు ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు


గోస్పాడు మండలం యాళ్లూరు గ్రామంలో ఓటు వేసేందుకు బారులు తీరిన ప్రజలు


అవుకులో బారులు తీరిన మహిళలు

# చుక్క పొడిచింది

యువ ఓటరు పోటెత్తారు.. మహిళలు బారులు దీరారు.. అవ్వాతాతలు, దివ్యాంగులు అడుగులో అడుగేసుకుంటూ కదలి వచ్చారు.. రాజ్యాంగం ఇచ్చిన హక్కును వినియోగించుకోవడానికి వయోజనులు ఉత్సాహం చూపారు. సోమవారం పోలింగ్ కేంద్రాల వద్ద చైతన్యం వెల్లివిరిసింది. ఉదయం 7 నుంచి ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం అర్ధరాత్రి వరకు కొనసాగింది. మంచి పాలకులను ఎన్నుకునేందుకు ఓటర్లు గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. ఈవీఎంలలో తమ తీర్పును నిక్షిప్తం చేశారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఓటర్లను ఆకట్టుకునే విధంగా పోలింగ్ కేంద్రాలను తీర్చిదిద్దడం సత్ఫలితాలను ఇచ్చింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గతంలో కంటే ఎక్కువ శాతం పోలింగ్ నమోదు కావడం విశేషం. -సాక్షినెట్‌వర్క్


వెల్దుర్తి మండలం బోయనపల్లె పోలింగ్ స్టేషన్ ఎదుట ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్


ఆళ్లగడ్డలో ఓటర్లకు మందులు అందజేస్తున్న ఏఎన్‌ఎంలు


ఎమ్మిగనూరు మండలం గుడేకల్ గ్రామంలో బారులు తీరిన ఓటర్లు


నంద్యాలలో ఓటు వేసి వస్తున్న దివ్యాంగుడు


బేతంచెర్ల పట్టణంలో ఓటు వేసిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి


ఉయ్యాలవాడలో ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి


గడివేముల పోలింగ్ కేంద్రాన్ని ఫొటో తీసుకుంటున్న ఎన్నికల పరిశీలకుడు పంకజ్ కుమార్


ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామంలో బురద అంటకుండా ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మెలు


ఎమ్మిగనూరు మండలం కె.తిమ్మాపురంలో ఓటు వేసేందుకు వెళ్తున్న దివ్యాంగురాలు


సి.బెళగల్ పోలింగ్ కేంద్రంలో గాయపడిన పోలింగ్ సిబ్బందికి వైద్య సేవలు అందుస్తున్న దృశ్యం


ఆత్మకూరులో బారులుతీరిన ముస్లిం ఓటర్లు


కౌతాళం మండలం బదినేహాల్‌లో...


దొర్నిపాడు మండలం డబ్ల్యూ గోవిందిన్నెలో బారులు తీరిన మహిళలు


ఆలూరులో బురదలోనూ ఓటువేసేందుకు..


అవుకు మండలం రామాపురంలో వర్షంలోనూ ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు


సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

ADMISSIONS
■ R.R. క్రిస్టియన్ కాలేజీ ఆఫ్ నర్సింగ్, కర్నూలులో B.Sc(N), P.B.B.S.C(N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలులో (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కొరకు సం.ప్ర: 94402 89937. [L-795791]

COMPUTER EDUCATION
■ NICE Computers: Summer Computer Courses, MS Office, DTP, Tally, C, C++, Java, PGDCA, Spoken English etc., V.R.Colony, 1st Lane, KNL. Cell: 93968 61308. [L-795781]

DMLT ADMISSIONS
■ DMLT 2 సం॥ల కోర్సుకు అడ్మిషన్లు జరుగుచున్నవి. Q : ఇంటర్ పాస్ (ఏ గ్రూపైన) అర్హులైన వారికి విద్యాదీవెన. SEEDS కాలేజ్, కమలానగర్, ATP. సెల్: 9440255034, 8897761840. [A-1993]

SINGLE SITTING
■ SINGLE SITTING : 10th, 12th, B.A., B.Com., B.Sc., M.A., M.Com., M.Sc., M.B.A, BBA, BCA, B.Tech., D.Ed., B.Ed., Agriculture, Pharmacy, Nursing, (For Drop outs /Back Logs) from recognised Universities. Exams in May/June Cont: ✆ : 73383 76874 [R-451]

REAL ESTATE

PLOT FOR SALE
■ కర్నూలు నందికొట్కూరు రోడ్డు, గార్గేయపురం, కొత్త 4 లైన్ల రోడ్డుకి కొత్త వెంచర్‌లో 30x45, 30x40 సైజు ఓపెన్ ప్లాట్లు కలవు. సం.ప్ర: 74269 76199. [L-795798]

SERVICES

బంగారం కొనబడును
■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్: 73821 14647. [V6481]

WANTED
■ WANTED SALES CONSULTANT FOR KUN HYUNDAI CAR SHOWROOM AUTO NAGAR KURNOOL. (KURNOOL, NANDYAL & ADONI). Contact: (SUBBU: 9160114474, PUNITH: 9133314336). [L-800601]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సం.ప్ర. 9948666206, 8573633520. [M-1233982]

■ కర్నూలు జిల్లా, ఓర్వకల్లు నందు సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్ కావలెను. Q: 10th పాస్, 12 గం. డ్యూటీ. PF, ESI కలవు. Age : 45 సం॥లోపు. 9390430299, 9381838140. [A-1994]

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డ్రైవర్స్ కావలెను. జీ: 15000- 40000, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 7995984445 [HA-130]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ వింగ్
70750 09185
70750 09165
4 Lines Classified Rs. 300/-
For Extra Line Rs. 75/-
Classified Display Rs. 215/-


# పోలింగ్ రోజూ టీడీపీ ప్రలోభాలు

- కేంద్రాల వద్దే యథేచ్ఛగా కరపత్రాలు ఉన్న కవర్లతో డబ్బుల పంపిణీ
- దొంగ ఓట్లు వేసిన ఆల్కాలీస్ ఉద్యోగులు
- ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- భోజనం, టిఫిన్లు, వాటర్ బాటిళ్లు సరఫరా చేసి పోలింగ్ సిబ్బందికి ఎర
- స్వతంత్ర అభ్యర్థుల ఏజెంట్లకు డబ్బుతో ఎర
- కృతజ్ఞతతో సహకరించిన కొందరు ఏజెంట్లు



ఓటర్లతో టీడీపీ నాయకుల చర్చలు

కర్నూలు: టీడీపీ నేతలు పోలింగ్ రోజు కూడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేశారు. డబ్బులు పంచుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారు. కర్నూలులోని ఖండేరి వీధిలోని సీరాక్ స్కూల్ దగ్గర ఓ కిరాణ షాపులో టీడీపీ అభ్యర్థి తరఫున ఆయన శ్రేణులు ఓటర్లకు డబ్బులు పంపిణీ చేసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలంటూ పోలింగ్ కేంద్రాలకు తరలించారు. పాతబస్తీ 6వ వార్డులోని గరీబ్ నగర్‌లో ఉన్న ఓ పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ శ్రేణులు కరపత్రాలతో ఉన్న డబ్బు కవర్లను పంపిణీ చేసి ఓటర్ల మద్దతును కోరారు. బిర్లా గడ్డ వద్ద పోలింగ్ కేంద్రం సమీపంలోనే టీడీపీ నగర పార్టీ ప్రధాన హోదాలో ఉన్న ఓ నాయకుడు ఓటర్లకు డబ్బు పంపిణీ చేస్తూ హల్‌చల్ చేశాడు. కర్నూలు సి.క్యాంప్ సెంటర్‌లోని మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆల్కాలీస్ ఉద్యోగులు దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించగా ఆ ప్రాంతం ప్రజలు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఇద్దరు ఆల్కాలీస్ ఉద్యోగులకు పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ఇవేకాదు.. టీడీపీ అభ్యర్థి ఓటర్లను ప్రలోభాలకు గురి చేశారడానికి ఇంకెన్నో ఉదాహరణలు ఉన్నాయి. నిర్దేశిత ఓటర్లను ఎంచుకుని వారికి మాత్రమే డబ్బు పంపిణీ చేయడం కనిపించింది. వార్డుల్లో సక్రమంగా డబ్బులు పంపిణీ చేయలేదని తమ పట్ల వివక్ష చూపారని కొంతమంది మహిళల నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ కార్యకర్తలకు నిలదీతలు ఎదురయ్యాయి. కొంతమంది మహిళలకు అక్కడే డబ్బులు పంపిణీ చేసి దేవుడి మీద ఒట్టు వేయించుకోవడం కూడా పాతబస్తీలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకోవడం కనిపించింది.

## పోలింగ్ ఏజెంట్లకు ప్రలోభాలు...

ఎన్నికలు ప్రశాంతంగా నిస్పక్షపాతంగా జరిగేలా చూడటంలో పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించే అభ్యర్థి తరఫు ఏజెంట్ల పాత్ర కీలకం. బోగస్ ఓట్ల గుర్తింపు, అవకతవకలు లేకుండా పోలింగ్ జరగడానికి నిబద్ధతతో పని చేయాలి. ఈవీఎంలు తెరిచే సమయంలో పర్యవేక్షించడంతో పాటు ఓటరు జాబితా ఆధారంగా ప్రతి ఓటరును నిశితంగా పరిశీలించి అనుమానాలు ఉంటే అభ్యంతరాలు లేవనెత్తాలి. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎంలకు సీల్ వేసేవరకు అక్కడే ఉండి గమనించాలి. అన్ని పార్టీల అభ్యర్థుల పర్యవేక్షణలో పోలింగ్ జరిగితే అక్రమాలకు పాల్పడటానికి అవకాశం ఉండదని టీడీపీ అభ్యర్థి స్వతంత్రులతో పాటు ప్రతిపక్షాలకు చెందిన కొందరు ఏజెంట్లను డబ్బుతో ఎరవేసి ప్రలోభాలకు గురిచేసినట్లు ఆయన వర్గీయుల్లోనే చర్చ జరుగుతోంది.

## పోలింగ్ సిబ్బందికి ఎర...

ఎన్నికల విధుల్లో పాల్గొన్న పోలింగ్ సిబ్బందికి కర్నూలులోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ప్రత్యేక మెనూ అమలు చేశారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం టీ బిస్కట్లు అందజేశారు. అయితే వారికి కూడా టీడీపీ అభ్యర్థి ధన బలంతో ఎర వేసి వారి సహాయం తీసుకునేందుకు ప్రయత్నించారు. కర్నూలులోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో తన సిబ్బంది చేత టిఫిన్లు, భోజనాలు, వాటర్ బాటిళ్లు సరఫరా చేసి సహకారాన్ని కోరారన్న చర్చ జరిగింది. కొన్ని బూత్‌లలో రిలీవింగ్ పేరుతో టీడీపీ ఏజెంట్లు లోపలికి, బయటకు తిరుగుతూ అటు ఓటర్లను, ఇటు సిబ్బందిని ప్రలోభాలకు ప్రయత్నించారు. మరికొన్ని చోట్ల టిఫిన్లు, భోజనాల సరఫరా పేరుతో టీడీపీ కార్యకర్తలు పోలింగ్ బూత్‌లోకి చొచ్చుకెళ్లడంతో పోలింగ్ విధుల్లో ఉన్న సిబ్బందికి తీవ్ర అంతరాయం కలిగింది. పాతబస్తీలోని మూడు పోలింగ్ కేంద్రాల వద్ద టీడీపీ కార్యకర్తలు సరఫరా చేసే భోజనాలు అవసరం లేదంటూ సిబ్బంది నిరాకరించి వెనక్కు పంపారు. పాతబస్తీ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు బహిరంగంగా టీడీపీ మద్దతుగా సమీపంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లపై ఒత్తిడి చేయడం అక్కడ చర్చనీయాంశమయ్యింది. ఇదే విషయాన్ని అక్కడ ఉన్న కొందరు ఓటర్లు ఆ శాఖలోని అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడం కూడా చర్చనీయాంశమయ్యింది.

# అదే అతని 'చివరి' ఓటు


ఓటు వేసి మృతి చెందిన బోయ నరసింహుడు(ఫైల్)

పగిడ్యాల: మండలంలోని బీరవోలు గ్రామానికి చెందిన బోయ నరసింహుడు (65) సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న కొద్ది నిమిషాల్లో మృతి చెందాడు. ఇతను జగనన్నకు వీరాభిమాని. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం ఓటు వేయాలనే ఆతృతతో ఉదయాన్నే ఆటోలో పోలింగ్ కేంద్రానికి వెళ్లాడు. తనని కలసిన వారినందరికీ ఫ్యాన్ గుర్తుకు ఓటేస్తానని చెప్పాడు. పోలింగ్ కేంద్రంలో ఓటు వేసి ఇంటికెస్తుండగా మార్గమధ్యలోనే తుది శ్వాస విడిచాడు. బోయ నరసింహుడు మృతి సమాచారం తెలుసుకున్నా శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబీకులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లె సత్యనారాయణరెడ్డి, భాస్కరరెడ్డి, భూషిరెడ్డి తదితరులు ఉన్నారు.

## వర్షానికి కూలిన భారీ వృక్షం

గడివేముల:నంద్యాల - నందికొట్కూరు రహదారిలో ని తలముడిపి బాట సమీపంలో సోమవారం సాయంత్రం భారీ గాలులకు రోడ్డు పక్కన ఉన్న భారీ వృక్షం నే లకూలింది. రోడ్డుకు అడ్డంగా పడటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ బీ టీ వెంకటసుబ్బయ్యఅక్కడికి చేరుకుని జేసీబీల ద్వారా చెట్టును తొలగించడంతో రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.


నంద్యాల-నందికొట్కూరు రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్టు

# పిడుగు పడి యువకుడి మృతి

చిప్పగిరి: పిడుగుపాటుకు ఓ యువకుడు మృతిచెందాడు. ఈ ఘటన మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. సుంకప్ప, రామేశ్వరమ్మ కుమారుడు సురేష్(25) డిగ్రీ పూర్తి చేసి తల్లిదండ్రులకు చేదుడుగా ఉన్నాడు. తెల్లవారుజామున బహిర్భూమికని వెళ్లిన సురేష్ ఎంతకూ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా విగతజీవిగా పడి ఉన్నాడు. ఘటనా స్థలంలోని ఆనవాళ్లను బట్టి పిడుగుపాటుకు గురైనట్లు వారు తెలిపారు.

## రూ. 1.86 లక్షల నగదు సీజ్

ఎమ్మిగనూరురూరల్: పట్టణ సమీపంలోని అగ్నిమాపకం కేంద్రం దగ్గర గల చెక్ పోస్ట్ దగ్గర తనిఖీల్లో రూ. 1.86 లక్షల నగదును సీజ్ చేసినట్లు సెబ్ సీఐ భార్గవరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వెంకటాపురం కాలనీకి చెందిన ఆంజనేయులు అనే వ్యక్తి ఎటువంటి ఆధారం లేకుండా తన దగ్గర కలిగిన రూ. 1,86,000 సీజ్ చేసినట్లు తెలిపారు. నగదుకు సంబంధించిన ఆధారాలను చూపనందున సీజ్ చేసినట్లు చెప్పారు. తనిఖీలో ఎస్ఎస్‌టీ టీం-1 మధుబాబు, ఎఫ్ఎస్‌టీ-టీం 1 వరప్రసాద్, సెబ్ ఎస్ఐ సత్యనారాయణ, హెచ్‌సీలు గౌస్ రబ్బానీ, పీసీలు భరత్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆదోని రోడ్డులో సీజ్ చేసిన నగదును చూపుతున్న సెబ్ సీఐ భార్గవరెడ్డి